
వివరాలు మెయిన్‌లో

**ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలు**

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 17 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6

# ఓలింగా... ఓలింగా

## శివనామ స్మరణతో మారుమోగిన దురాజ్‌పల్లి

### వైభవంగా పెద్దగట్టు జాతర ప్రారంభం

### లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు

### కేసారం నుండి దేవరపెట్టె తరలింపు

### ఘనంగా గంపల ప్రదర్శన



**ప్రజాపక్షం/సూర్యా-పేట ప్రతినిధి:** శ్రీ లింగ మంతులస్వామి(పెద్ద గట్టు) జాతర ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమైంది. సూర్యాపేట మున్సిపాలిటీ దురాజ్‌పల్లి గ్రామంలో పెద్దగట్టుపై కొలువుదీరి భక్తులకు కొంగు బంగారంలా వీరాజిల్లుతున్న శ్రీ లింగమంతులస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి భక్తులు లక్షలాదిగా తరలి వచ్చారు. ఉదయం పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

కేసారం నుండి దేవరపెట్టే తరలింపు

**ఘనంగా గంపల ప్రదర్శన**

వరంగల్ జిల్లా చిట్టాయిపాలెం నుండి గత మూడు రోజుల క్రితం తరలించిన దేవరపెట్టేను కేసారం గ్రామంలోని మెంతనబోయిన వంశస్తుల వారి ఇంట్లో ఉంచిన దేవరపెట్టే(దేవతమూర్తులు ఉన్న)కు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి పెద్దగట్టుకు అర్ధరాత్రి తరలించారు. ఈ పెట్టేలో శ్రీ లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, సౌడమ్మ దేవతమూర్తుల విగ్రహాలు ఉంటాయి. వాటితో పాటు బియ్యం, పాలు, పెరుగు, నెయ్యి, కుంకుమ, కొబ్బరి కాయ, నిమ్మలకాయలు, గుగ్గిళ్ళ, మైశాచిలు ఉంటాయి. అనంతరం ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వెదురు గంపల్లో స్వామివారికి బోనానికి సంబంధించిన సామాగ్రిని నెత్తిన పెట్టుకొని అందులో అఖండ దీపం వెలుగించుకొని తీసుకవచ్చి గుడి చుట్టూ ప్రదక్షణలు చేశారు.

**శివనామ స్మరణతో మారుమోగిన దురాజ్‌పల్లి**

పెద్దగట్టు జాతర మొదటి రోజు లింగా.. ఓ లింగా, ఓం నమశివాయ్య అంటూ భక్తులు చేసిన శివనామస్మరణతో దురాజ్‌పల్లి పరిసర ప్రాంతాలు మారుమోగాయి. పోతురాజుల వేషాదారణలో గజ్జెల లాగులు.. కాళ్లకు గజ్జెలు, భూజాన వీర చందు, మెడకు వీరడోలు వేసుకొని మోగిస్తూ భూమి అదిరేలా చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.



**65వ జాతీయ రహదారిపై దారి మళ్లింపు**

పెద్దగట్టు జాతర సందర్భంగా హైద్రాబాద్‌విజయవాడ 65వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలను మళ్లించారు. హైద్రాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, హూజూర్‌నగర్ మీదుగా కోదాడకు, విజయవాడ నుండి హైద్రాబాద్ వైపుకు వెళ్లే వాహనాలను కోదాడ నుండి హూజూర్ నగర్, మిర్యాలగూడ, నల్లగొండ మీదుగా నార్కట్‌పల్లికు మళ్లించారు. ఈ వాహనాల మళ్లింపు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు పోలీస్ అధికారులు ముందే ప్రకటించారు.







## ధర్మభిక్షం పోరాటాన్ని విద్యార్థి యువకులు ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు,నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం 103వ జయంతి సందర్భంగా సిపిఐ మర్రిగూడ మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకలు నిరంజన్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం పోరాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్,ఆకుల రఘుమయ్య,ఎరుకల యాదయ్య, కౌన్సిల్ సభ్యులు ఆకుల వెంకట్రామ్,మాధగోని నరసింహ,కర్నాటి అంజయ్య,యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తాము నేడు ఉన్నత స్థాయిలో స్థిరపడేలా విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో 1986/87 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1971లో ప్రారంభమైన పాఠశాలలో వేలాది మంది చదువుకొని నేడు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు గండూరి ప్రకాష్, పర్వతం శ్రీధర్, తీగల విజయలక్ష్మి , ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, అనిరెడ్డి వేణు మాధవరెడ్డి, శ్యాంసుందర్, సుధీర్, కృష్ణ, మధు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి భోగ్ బండరో ఫిబ్రవరి 15 నుండి 20 వరకు జరుగుతున్న సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలలో భాగంగా అజ్జలాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.సంత్ సేవాలాల్ మహరాజ్ తన జీవిత కాలమంతా గిరిజన అభివృద్ధి కోసం పోరాటం చేసి గిరిజనులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో మేగవత్ చందు నాయక్,లక్ష్మణ్,బావోజీ రమేష్ నాయక్, యాదగిరి,లాలు,కిషన్ ,రాందాస్,వేణు కుమార్,సుధాకర్,భజనశివ నాను ,కృష్ణ,చంటి,చరణ్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కులగణన చేపట్టాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి కన్వర్టెడ్ బీసీ అని కాంగ్రెస్ వారు అంటే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఏ కులమో చెప్పాలని బీజేపీ వారు అంటున్నారని, ఈ ఇద్దరి నేతల కులం ఏంటో తెలియాలంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నిజంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజ్వేషన్ల అమలుకు కృషి చేయాలన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** యాదాద్రి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్త వెంకటేశం సోదరుడైన మార్త జగదీష్ కూతురి వివాహం భువనగిరిలో జరిగింది. ఈ వివహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన దంపతులైన మాధురి విశాల్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వివాహంలో పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో హైదరాబాద్ జిహెచ్‌ఎంసిలోని సరూర్‌నగర్ కార్పోరేటర్ ఆకుల శ్రీవాణి పాల్గొంది. ప్రచార కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పీకె వెంకన్న, పార్టీ నాయకులు మైల పరమేష్, పొట్లపల్లి నర్సింహ్మా, బొడిగె లక్ష్మయ్య, గరిషే నరేష్, పెద్దగోని అంజన్, సిందం లింగస్వామి, బుస్సు లింగస్వామి, గంజి నర్సింహ్మా పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి** :తమిళనాడులో బుల్లెట్ పై తిరుగుతున్న దళితుని రెండు చేతులు నరికిన మనుమాధులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయకుమార్ డిమాండ్ చేశారు .ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులోని శివగంగ జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ అధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులు నరికి వేశారన్నారు.ఈ సంఘటనను కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు .వారిని కఠినంగా శిక్షించటం తో పాటు పది కోట్ల పరిహారం అందజేయాలన్నారు.




## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రావొద్దు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పవిత్ర మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల గోడపత్రిక కరపత్రాలను భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆలయ దాతల సహకారంతో ఉత్సవాలను అన్ని విధాల లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి, ధర్మకర్త కాల్య స్వాతి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పిట్టల బాలరాజు, పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, నిసంగి విద్యాసాగర్, చందుపట్ల రాజేశ్వరరావు, నానమ్మ కృష్ణ, వస్తుపుల సాయి తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికి బీర్ల కృషి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కృషి చేస్తున్నారని ఓబీసీ మండల అధ్యక్షులు, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకు లైటింగ్‌తో కూడిన డబుల్ రోడ్డు పనుల కోసం కోటి 70 లక్షలు మంజూరు చేశారని, సిఆర్‌ఆర్ ద్వారా లింగరాజుపల్లి, మోరిపిరాల గ్రామాలకు 5 కోట్ల 50 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 80 లక్షలు, ఎంఆర్‌ఆర్ ద్వారా ఆత్మకూరు నుండి కొరటికల్, ఇప్పళ్ళ, పల్లెపహాడ్ వరకు రోడ్డు పనులకు రెండు కోట్ల యాభై లక్షలు మంజూరు చేశారని వారు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల కమ్యూనిటీ హాళ్ల కోసం కోటి రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ చెరువులకు గోదావరి జలాలను సమకూర్చి వ్యవసాయ సాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వర్షం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం





**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలోని చిలకమర్రి ప్రేమ్ గార్డెన్ లో జరిగిన మాజీ ఎంపిపి,జడ్పిటిసి జెట్టమోని అంజయ్య యాదవ్‌ఈదమ్మ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నాయకులు వేరువేరుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లంపల్లి నరసింహ,దేవేందర్ నాయక్ మాజీ ఎంపిపి జానుయాదవ్ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మండల నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బాలకృష్ణ,నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పిల్లల గుండె పరీక్షల శిబిరం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో రెయిన్బో హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే ఉచిత పిల్లల గుండె పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రముఖ పిల్లల గుండెల డాక్టర్ కోనేటి నాగేశ్వర ,డాక్టర్ గణపతి సుబ్రహ్మణ్యం పేద పిల్లల గుండెలను పరీక్షించి, కావలసినటువంటి సలహాలు ఇచ్చి పిల్లలు తల్లిదండ్రులు అడిగిన సందేహాలను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి ప్రెసిడెంట్ డాక్టర్ దామర యాదయ్య మాట్లాడుతూ సూపర్ సిద్ధ నాగేశ్వరరావు, గణపతి చాలా అనుభవం ఉన్నటువంటి పిల్లల గుండె వైద్య నిపుణులు అని మన నల్లగొండకు వచ్చి మన పేద పిల్లల పరీక్షించడం చాలా అదృష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ పాస్ట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ చిన్న వయసుతోనే ఇలాంటి శిబిరాల్లో పాల్గొని వారికున్న పిల్లలకు గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకొని తొలి దశలో నిర్ధారించుకున్నట్లయితే భవిష్యత్తులో వారికి గుండె జబ్బులు వదలకుండా హార్ట్ టాక్స్ రాకుండా నివారించుకోవచ్చన్నారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ యాదయ్య సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కోనేటి నాగేశ్వరరావు ,డాక్టర్ విజయ్ కుమార్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ ఏవీఎస్ శ్రీనివాసరావు,డాక్టర్ జల్లా దైవదీనం,డాక్టర్ అనిత రాణి డాక్టర్ వసంతకుమారి డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/మోతె:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000/2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న నాటి విద్యార్థులు ఆనందంతో తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. 60 మంది విద్యార్థులు నాడు తరగతిలో ఉండగా అందరు కలుసుకొని అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు పుల్లయ్య, ఇండ్ల పరశురాములును ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మజ్జిగ, పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరిలో గత 40 రోజులుగా శివదీక్ష కొనసాగించిన శివస్వాములు ఇరుముడి కట్టుకుని పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరారు. ఈ సందర్భంగా శివ స్వాములకు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో శివమాలలు ధరించి నిష్టతో మండల దీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలంకు పాదయాత్రతో వెళ్ళటం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మెన్ కొల్లూరి రాజు, ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ, గంగరాజు సతీష్ ముదిరాజ్, పిలక సంతోష్, కిషోర్, రాళ్లబండి కృష్ణాచారి, ధీరవత్ వినోద్, ఎదగని సంతోష్, విజయ్ వర్షిత్‌లు పాల్గొన్నారు.

## 18, 19న నిరసనలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా ఈనెల 18, 19న మండల కేంద్రాల్లో ధర్నాలను నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వారు స్థానికంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 18న మండల కేంద్రాల్లో, 19న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నూకల జగదీశ్చంద్ర, మల్లు గౌతంరెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రెమిడాల పరుశురాములు, రొండి శ్రీనివాస్, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, దయానంద్, కరీమున్నీసా, మల్లయ్య, భిక్షం, గోవర్ధనా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపునకు ప్రచారం



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన పులి సర్వోత్తమ రెడ్డి ని అత్యధిక మెజార్టీతోని గెలుస్తున్నదని జి ఎచ్ ఎం సి సరూర్ నగర్ బిజెపి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ధీమా వ్యక్తం చేశారు. ఆదివా రం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టణ కేందర్ంలో పలువురు ఓటర్లను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దళి త మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్ కుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



## కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ శనివారం మిషన్ భగీరథ ఎస్ఈ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరా ల శ్రీనివాస్ కార్యదర్శి కుడతాల సైదులు మాట్లాడుతూ జివిపిఆర్ కంపెనీ ఐదు నెలలు పెండింగ్ జీతాలు బండ మల్లారెడ్డి ఏడు నెలల పెండింగ్ జీతాలు రాఘవ కన్స్ట్రక్షన్ మూడు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన చేశారు. ఇప్పటికైనా స్పందించి మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బత్తుల వెంకటేశం నేలపట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మ తిరుతపమ్మగోపయ్య స్వామి , అంకమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఆదివారం గ్రామపెద్దల సమక్షంలో శంకుస్థాపన నిర్మాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శివ, తన్నీరు కొండలు, దొంగల అంకరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు అవగాహన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని గ్రామీణ వైద్యులకు నెఫ్రాన్ కిడ్నీ సెంటర్, మాత్రిక సంతాన సాఫల్య కేంద్రం ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామీణ వైద్యులకు రెండు వ్యాధులపై పలు చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. డా. రాఘవేంద్ర, ప్రదీప్, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్‌రావు, గ్రామీణ వైద్యుల మండల శాఖ అధ్యక్షులు వెంక న్న, ప్రధాన కార్యదర్శి సోమలింగాచారి, జిల్లా ఈసి మెంబర్స్ శ్రీనివాస్, యాదగిరి, గ్రామీణ వైద్యులు ఆనంద్, రమేష్, కొండల్‌రావు, మధు, సైదులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/డిండి;** ప్రజల మనిషి కేసీఆర్ మరల సిఎం కావాలని ఆకాంక్షిస్తూ మాజీ సిఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిండి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు.

# ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షలు విరాళం



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియాలో నూతనంగా నిర్మితమైన శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి జీర్ణోద్ధారణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సాయి బృందావన్ కాలనీవాసులు మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో చేపట్టనున్న జీర్ణోద్ధారణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కొంతమంది భక్తులు ఆంజనేయస్వామి మాల ధారణ చేసి ఆలయ ఉత్సవాలలో పాల్గొన్నారు. దీనిలో భాగంగానే ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులకు హాలియాలోని సాయి బృందావన్ కాలనీవాసులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఆలయ నిర్మాణానికి తమ కాలనీ నుంచి మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఉత్సవాలలో హాలియాలోని ఎంతోమంది యువకులు ఆంజనేయ స్వామి మాల ధరించి ఆలయ నిర్మాణంలో తమ వంతు సేవ చేస్తున్నారు. దీనిలో భాగంగానే శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో చేపట్టనున్న కార్యక్రమాల గురించి తెలిపేందుకు కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 19 నుంచి 23 వ తేదీ వరకు చేపట్టనున్న ఈ ఉత్సవ కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...



**ప్రజాపక్షం/దేవరకొండ:** మొక్కులు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఈనెల 17న గ్రీన్ ఇండియా చాలెంజ్ రూపకర్త జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమ పోస్టర్లను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కృష్ణ, మధు, చంద్రమౌళి, బాబా, అఫ్రోజ్, జమీర్, శ్రీను తదితరులు ఉన్నారు.

# సంతలో రైతుల సౌకర్యాల కల్పనకు కృషి



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు కావాల్సిన సౌకర్యాలకు కృషి చేస్తున్నట్లు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించి రైతులతో మాట్లాడారు. వ్యాపారస్తులు, రైతులు శని, ఆదివారాల్లో పశువుల సంతలో జరిగే పశువుల క్రయ విక్రయాలు స్వేచ్ఛగా నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. మార్కెట్ యార్డులో తాగునీరుతో పాటు పశువులకు, వ్యాపారస్తులకు రైతుల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సమస్యలపై వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌ఏ పద్మావతి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతులు, వ్యాపారులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వ్యాపారస్తులు నేరుగా ప్రశాంతంగా సంతలో వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. రైతులు సంతకు వచ్చి పశువులను కొనుక్కొని వెళ్లే సమయంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గేట్ వద్ద పోలీస్ పిసి వసూలు చేస్తున్నారని రైతులు, చైర్‌పర్సన్‌కు విన్నవించుకున్నారు. అంతేకాకుండా ఆంధ్ర ఇతర గ్రామాల నుండి పశువులను వాహనాలలో సంతకు తీసుకవచ్చే సమయంలో పోలీసులు ఆపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో కమిటి నెంబర్లు పొలంపల్లి వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు సహకరించండి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో గతంలో చేసిన సర్వేలో నమోదు చేసుకొనని వారు, తిరిగి నమోదు చేసుకొనుటకు ఈనెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రభుత్వము అవకాశం కల్పించారని సర్వే నమోదు చేసుకొని వారు సర్వే అధికారులకు సహకరించాలని మోటకొండూరు ఎంపిడిఓ ఇందిర తెలిపారు. టొల్ ఫ్రీ నెంబర్ 04021111111. ద్వారా పేరు నమోదు చేసుకుంటే వారి ఇంటికి వచ్చి సర్వే ఫారం పూర్తి చేయబడునని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రత్యక్షంగా హాజరై వారి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని సర్వే ఫారం నింపి అప్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో సామాజిక కులగణన సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తి స్థాయిలో ఫారం నింపిన దరఖాస్తులు ప్రజాపాలన సేవా కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి అప్లోడ్ చేసుకోవచ్చునని మోట కొండూరు మండలంలోని వివిధ గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## కెసిఆర్‌ను కలిసిన సోమరమేష్

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ ఉద్యమ సారధి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా ఆదివారం బీబీనగర్ మండలంకు చెందిన గొర్రెల మేకల సంఘం మండల అధ్యక్షులు సోమ రమేష్ కెసిఆర్‌కు అడ్వాన్స్‌గా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## చల్లా లక్ష్మీకాంత్‌ను అభినందించిన ఆర్యవైశ్యులు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఇటీవల ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ఎన్నికైన చల్లా లక్ష్మీకాంత్‌ను జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆదివారం ఆర్యవైశ్య కళ్యాణ మండలంలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య కమ్యూనిటిలో అనేక సంఘాలు ఉన్నాయని, ఎవరు ఏ సంఘంలో పని చేసిన ఆర్యవైశ్య మహాసభకు సహకరించాలన్నారు. ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఏకాభిప్రాయం కుదరకపోయిన కలుపొకని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సంఘం బలోపేతంతో పాటు ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి పని చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, మీలా మహాదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బండారు రాజా, గట్టు శ్రీనివాస్, ఈగ దయాకర్, కక్కిరేణి శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ ఆదేశాల మేరకు, సంస్థ నల్లగొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షౌత్సవాలను విజయవంతం చేయాలని డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. ఈ పక్షౌత్సవాల్లో భాగంగా సంస్థ పరిధిలోని డిపోలు, ఇతర కార్యాలయాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అదే విధంగా, స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని పెంపొందించేలా ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ, సామూహిక శుభ్రత కార్యక్రమాలు, సఫాయి కార్మికులను సత్కరించడం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం వంటి వివిధ రకాల కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

## యుద్ధభేరి ధర్నా జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీన నుంచి అమల్లోకి తీసుకరానున్న యూనిటైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్) ను నిర్వహిస్తూ మార్చి 2న హైద్రాబాద్ ఇందిరపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న యుద్దబేరి ధర్నాను జయపద్రం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్‌ఈయు ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ధర్నాకు జిల్లా నుండి సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎస్‌తో ఉద్యోగుల భవిష్యత్ కార్పోరేట్లకు తాకట్టుపెట్ట వద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికతో చెప్పినట్లు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, యూపిఎస్ విధానంలోకి వెళ్లకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సఘం అధ్యక్షుడిగా అశోక్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు బొమ్మిడి అశోక్ అన్నికయ్యారు. ఆదివారం మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్‌రావ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతంతో పాటు ఆర్య వైశ్యులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అశోక్‌ను అభినందించారు.

## కొత్త దంపతులను ఆశీర్వదించిన ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పలు వివాహ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సిరెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వధువరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన బీరెల్లి లక్ష్మ య్య కుమార్తె, దేవరుప్పుల మండలంలోని పెద్దమదూర్ గ్రామానికి చెందిన గనిపాక బక్కయ్య కుమారుని వివాహం మండలకేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో జరుగగా ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## నేటి నేతలకు ఆదర్శం కావాలి సంజీవయ్య

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రస్తుతం యావత్ భారతదేశంలోని రాజకీయ నేతలు ఓట్లు, సీట్లు, తప్ప ప్రజలను దృష్టిలో పెట్టుకోకుండా ఉచితం, ఉచితం అంటూ ఆర్థికంగా దేశాన్ని, రాష్ట్రాలను, దివాలా ఇస్తున్నారు. తప్ప ఏ ఒక్కరు ఆదర్శం గా దామోదర సంజీవయ్యను తీసుకోవాడం లేదు.1960–62 మధ్యకాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య, ఆనాటి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, టీచర్లకు వృద్ధులకు పెన్షన్ విధానాన్ని తీసుకోవచ్చారు. అలాగే అవినీతి లంచగొండి విధానాన్ని రూపుమాపడానికి ఏసీబీని తీసుకువచ్చిన నేత ఇతనే, కాపులు అధికంగా ఉండే సామాజిక వర్గాన్ని బీసీ జాబితా నుండి తొలగించడంతో తిరిగి వారిని బిసి జాబితాలో చేర్చారు. 6000 ఎకరాల సొంత భూమిని నిరుపేదలకు పంచి పెట్టారు. దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకుంటే రాష్ట్రం, దేశం, అభివృద్ధిలో ఆర్థికంగా ముందుకు వెళుతుందని ప్రజలు ఆయన జయంతిని పరిష్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పలు వర్గాల ప్రజలు సంజీవయ్య కు నివాళులు అర్పించారు.

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. సోమవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని,సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** బంజారాలతో పాటుగా యావత్ భారతదేశంలోని ప్రజలందరి కోసం అహింసను, మత్తు పానియాలనుండి దూరంగా ఉండడానికి, మూఢనమ్మకాలను, రూపుమాపడానికి గాంధీ కంటే ముందే కృషిచేసిన గొప్ప వ్యక్తి, బంజారాల ఆరాధ్యుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ అని సేవాలాల్ లెజెండ్ యూత్ అసోసియేషన్ నాయకులు లకావత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. బంజారాల ఆరాధ్యుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఆదివారం ధూల్మిట్ట మండలంలోని బెక్కల్ శివారులోని శివాలి తండాలో సేవాలాల్ లెజెండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సేవాలాల్ లెజెండ్ యూత్ అసోసియేషన్ నాయకులు లకావత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... బంజార ప్రజలతో పాటుగా దేశ ప్రజలకోసం చైతన్యం తీసుక వచ్చి, అనేక మంచి కార్యక్రమాలను నిర్వహించిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజార పెద్దలు లకావత్ హరిలాల్ నాయక్, బీక్యా, కిసన్, రుప్లా, రాజు, లక్ష్యన్, రెడ్యానాయక్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి కవితకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ జాగృతి నాయకురాలు ఎంఎల్‌సి కవితకు సిద్దిపేట పరిధిలోని పొన్నాల దాబాల వద్ద ఆదివారం సిద్దిపేట జిల్లా జాగృతి నాయకులు,బిఆర్ఎస్‌వి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిద్దిపేట ముద్దుబిడ్డ కవితపై గులాబీ వర్షం కురిపిస్తూ,గజమాలతో సన్మానించి,బోనాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీస్‌కన్వెన్షన్‌హాల్‌లో జరిగిన నమస్తే తెలంగాణ ఎడిటర్ కృష్ణమూర్తి కుమారుని వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పర్వతనేని శ్రీదర్‌రావు,ప్రశాంత్, గ్యాదరి గిరి,మమత తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజాపక్షం/రామాయంపేట:** 1999–2000 సంవత్సరం రామాయంపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని శ్రీకర ఫంక్షన్‌హాల్‌లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరు ఒకే వేదికపై కలిసి గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా ముందుగా తమకు విద్యాబుద్దులు నేర్పి అకాల మరణం చెందిన ఉపాధ్యాయుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రాద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయులువిద్యార్థుల పరిచయ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. వేదికపై విద్యార్థులు తమ మనోబావాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు అందించిన నైతిక విలువలతో సమాజంలో గుర్తింపు పొందామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిషన్, బలరాంరెడ్డి, సుదాకర్, రవీందర్, భూపాల్‌రెడ్డి, వెంకటమ్మ, రాధికలు హాజరయ్యారు.

# నాగర్‌కర్నూల్ శంఖారావానికి తరలివెళ్లిన సగరులు..



**ప్రజాపక్షం/రామాయంపేట:** సగరుల హక్కుల సాదన కోసం నాగర్‌కర్నూల్‌లో చేపట్టిన శంఖారావానికి మెదక్ జిల్లా సగరులు ఆదివారం తరలివెళ్లారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా సగర సంఘం ప్రదాన కార్యదర్శి మర్కు నగేష్ సగర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో సగరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సగరులను బీసీడి నుండి బీసీఏలోకి మార్చాలన్నారు. సగర ఫెడరేషన్‌ను కార్పోరేషన్‌గా మార్చి నిదులు కేటాయిస్తూ పాలకమండలిని ఏర్పాటు చే యాలన్నారు. భవన నిర్మా ణ పనుల్లో జరిగే ప్రమాదం వల్ల సంబవించే వైకల్యానికి 10లక్షలు, మరణానికి 25లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. నిర్మాణ రంగంపై జీవిస్తున్న సగరులకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 27ను అమలు చేస్తూ 50 సంవత్సరాలు పైబడిన నిర్మాణ రంగ కార్మికులైన సగరులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమా ండ్ చేశారు. మెదక్ జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు నేతృత్వంలో సగర శంఖారావానికి తరలివెళ్లిన వారిలో జిల్లా ప్రదాన కార్యదర్శి మర్కు నగేష్ సగర,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్లెట్ల రవీందర్ సగర, జిల్లా ఉపాధ్యక్షులు అడివయ్య సగర, జిల్లా ప్రచార కార్యదర్శి ఉప్పరి యాదగిరి సగర, జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ సగర, ఏగొండ సగర, అల్లాదుర్గం మండల అధ్యక్షులు సాయిలు సగరతో పాటు తదితరులు ఉన్నారు.

## కొండపోచమ్మను దర్శించుకున్న రాజ్య సభ సభ్యులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణలో ప్రసిద్దిగాంచిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ కుటుంబ సమేతంగా కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న ఎంపికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మహేందర్‌రెడ్డి, కనకయ్య, హరి, చిన్నా, సుధాకర్, లక్ష్మ ణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కన్నూర్‌కు వొడితల ప్రణవ్ రాక



**ప్రజాపక్షం, కమలాపూర్:** శాసనమండలి పట్టభద్రుల ఎన్నిక పై సమీక్ష సమావేశాన్ని మండలంలోని కన్నూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి శ్రీనివాస్ రావు స్వగృహం నందు ఏర్పాటు చేస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు హాజరుకానున్నట్లు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సర్పంచ్, ఎంపిటిసిలు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఝాన్సీ రాణి విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/రాయపర్తి:** బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి చేయూతనందించారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బైరు సుధాకర్, గబ్బెట వెంకన్న శివరామపురం గ్రామానికి చెందిన తాటికాయల యాకమ్మ, తాటికాయల రాజు, చెడుపాక ఉప్పలయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బైరు యాకన్న, గూడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, అమ్మి రెడ్డి, కోలా సంపత్, చెడుపాక కుమార్, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, నాగపూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రమాదాలు, వేరే కారణాల వల్ల రక్తస్రావం జరిగినా, మరేరకంగానో రక్తలేమి వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకోవడం ద్వారా ప్రాణదాతలు కావొచ్చని లయన్స్‌క్లబ్ ఆబాద్ పూర్వ రీజియన్ చైర్మన్, రక్తదాన శిబిరం కో ఆర్డినేటర్ కదిరె రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ (నేడు) మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు లయన్స్ ప్రముఖులు హాజరవుతున్నారని కావున రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని రౌతు స్వర్ణలతాదేవి కిషోర్ దంపతుల కుమార్తె వైష్ణవి దేవిని నూతన వస్త్రలంకరణ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్‌బి న్యూస్ వ్యవస్థాపకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు రేపాక రాజేందర్, రావి నరసింహారెడ్డి, ఎండి చోటి మియా, విడిదినేని అశోక్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, మోటపోతుల శివ శంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్,సుంకరి సుధాకర్ రెడ్డి, ఓరుగంటి కృష్ణ పోశాల మహేష్ ఓదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రలో కోటగుళ్లను సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం బండి లింగంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానవిహారాయాత్రలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. ఆలయ విశిష్టతను శిల్ప సౌందర్య గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ యాత్రలో పాఠశాల హెచ్‌ఎం రాజు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, సుజాత, శివకుమార్, రూప, నవ్య, రేణుక, పాల్గొన్నారు.

# గ్యారా షహీద్ దర్గాలో... ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ గ్యార షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మూతవలీలకు సందేల్ సమర్పించారు. రెండు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు జరగగా, మతాలకు అతీతంగా గ్యారా షహీద్ దర్గాను ప్రజలు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పార్టీ నేతలు విరాసత్ అలీ, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, గుంటుకు రాజు, అల్తాఫ్, రియాజ్, జాఫర్ ఖాన్, వాజిద్, మోసిన్, అజీజ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కెసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరు కుంటుండగా, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గ్యారా షహీద్ దర్గాలో మొక్కుకున్నట్లు స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు





**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గంలోని పలు వివాహాలకు హాజరై నూతన వధువరులను మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు ఆశీర్వదించారు. పోలీసు కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సంపాధకులు కృష్ణ మూర్తి కుమారుడు తీగుళ్ల కృష్ణమూర్తి కుమారుడు శ్రీకర్ శర్మ, మనస్వినిల వివాహానికి మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి,పాడి కౌశక్‌రెడ్డి, ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎంఎల్‌ఏ ఎర్రవెల్లి దయాకర్ రావు.మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కెటిఆర్‌లతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. సెల్ఫీలు దిగి యువతను ఉత్సాహ పర్చారు. అలాగే సిద్దిపేట నియోజక వర్గంలోని మార్కెట్‌యార్డులో కాంగ్రెస్ నేత దరిపల్లి చంద్రం కూతురు వివాహానికి, మెట్రో, విఎఆర్ గార్డెన్,దేవి గార్డెన్. ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పలు వివాహాలికు మాజీ మంత్రి హరీష్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

# కాలుష్య నివారణకే 'సక్షమ్' కార్యక్రమం

పెట్రోల్ వినియోగాన్ని తగ్గించాలి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాలుష్య నివారణకే కేంద్ర ప్రభుత్వం సక్షమ్ ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని, డీజిల్ పెట్రోల్ వినియోగాన్ని తగ్గించి సోలార్ వినియోగాన్ని పెంచుకోవాలని భూపాలపల్లి మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ కే వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హెచ్పీసీఎల్ వారి ఆధ్వర్యంలో సక్షమ్ కార్యక్రమం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా పెట్రోలియం ప్రోడక్ట్ కాన్సన్ట్రేషన్ గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యొక్క 2ఖేల్ వాగ్దాన్ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ, నినాదాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ సేల్స్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, డీలర్ గండ్ర హరీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, మహేందర్, సిఎస్ఏ సిబ్బంది, గ్యాస్ డీలర్స్ కె శ్యామ్, భూపాలపల్లి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చదువులమ్మ ఒడిలో చిగురించిన గత స్మృతులు

చిట్యాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010–2011పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం చదువులమ్మ ఒడిలో చిగురింపజేసిన గత స్మృతులను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులందరూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. కుటుంబ భాద్యతలను మోస్తూ ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయ్యంగా పలకరించుకున్నారు. దోస్త్ మేరా దోస్త్ అంటూ ఒకరినొకరు అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను మెమోంట్, శాలువాలతో ఘనంగా సత్కరించి పాదాభివందనాలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. 14 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారంగపాణి,వెంకటేశ్వర్లు, రఘు, కుమార్ పూర్వ విద్యార్థులు మైదం శ్రీకాంత్, గుండా సురేష్, గడ్డం వెంకటేష్, నయీమ్ పాష, నాగరాణి, మండ సంధ్య, కాంపెల్లి శిరీ ష, ఆమనీ,కొప్పుల రమణ కుమార్, మౌనికలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా... గ్యారా షహీద్ దర్గా

రెండు రోజులపాటు ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని గ్యారా షహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. కుల మతాలకతీతంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు ఈ దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పురాతన కాలంలో కరువు కాటకాదులతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతూ భయంకరమైన రోగాల భార్యను పడగా, గ్యారా షహీద్ దర్గాలో ప్రార్థనల అనంతరం పరిస్థితి చక్కబడి పాడి పంటలు సమృద్ధిగా పండినట్లు ప్రచారంలో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏటా రెండు రోజులు ఉర్సూ ఉత్సవాలు నిర్వహిస్తుండగా, అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కాగా ఆదివారం గ్యారా షహీద్ దర్గాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, గంధం, మిఠాయి, కొబ్బరికాయలు తదితర వాటిని ఆయన ముత్తావలీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత సామరస్యానికి గ్యారా షహీద్ దర్గా ప్రతీకగా నిలుస్తుందని, మైనార్టీల సంక్షేమానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు సాజిద్ బేగ్, సమీర్, రాములు గౌడ్, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీను, అంజద్, శివారెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి లో వివాహ వేడుకల మందిరాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను, చిన్నారిని ఆశీర్వదించారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ మంజూరునగర్ లో లావుద్య మధుకర్ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. పుల్లూరి రామయ్యపల్లిలో మొర్రి కొమురయ్య యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో వెన్నపురెడ్డి శంకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారై నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు.

# లక్ష్మీనరసింహ పెయింటింగ్ యూనియన్ మాజీ కోశాధికారికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం లక్ష్మీనరసింహస్వామి పెయింటింగ్ యూనియన్ మాజీ కోశాధికారి ఎస్కే రబ్బాని ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది తిరిగి ఆరోగ్య పరిస్థితి మెరుగవడంతో తిరిగి గణపురం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా తనతో టిపని చేసిన యూనియన్ సభ్యులు తమ వంతు సహాయంగా ఎస్.కె రబ్బాని కి ఆర్థిక సహాయంగా లక్ష్మి నరసింహ పెయింటింగ్ యూనియన్ సభ్యులు తమ వంతు సహాయం పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మాజీ జడ్పిటిసి బాలు యాదవ్



**ప్రజాపక్షం/గజ్వేల్:** మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వర్గల్‌లో మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున క్షేత్ర ఆవరణలో పార్టీ శ్రేణులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ, గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటగా, పార్టీ ఆదేశాల మేరకు కేసిఆర్ జన్మదినాన్ని ఈనెల 17న ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో నిమగ్నం అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, కృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల దగ్గర నుంచి భూములను లాక్కున్న శంకర్‌నాయక్

## గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రారోపణలు



**ప్రజాపక్షం/గూడూరు:**గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూ బాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కింద 50 వేల పై చిలుకు ఓట్లతో ఓడిపోయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు బుద్ధి రావడం లేదని తాను అధికారంలో  ఉన్నప్పుడు రైతులు దగ్గర నుంచి భూములను లాక్కోని కబ్జా చేసి శంకర్‌నాయక్ తన పేరు మీద పట్టాలు చేయించుకున్నాడు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ని యోజక వర్గ కార్యకర్తలు ప్రజలు తరలి వచ్చి ఘనంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ ముందు రోజు ఈ ప్రభుద్వన్ని అబాసపాలు చేసే క్కమంలో కోంద మంది కాంగ్రేస్ కార్యక్రర్తలు దాన్ని అడ్డుకున్న సందర్బంలో జరిగిన ఘర్షణను దృష్టిలో పేట్టుకుని వితేకరుల సమావేశంలో ఎమ్యేల్యే మురళి నాయక్ పట్ల అనుచిత వాక్యాలను చేయడం జరిగింది. ఈ వాక్యలను గూడూరు మండల కాంగ్రేస్ పార్టీ తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎమ్యేల్యే మురళి నాయక్‌ను దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని చెప్పేసీ మాజీ ఎమ్యేల్యే శంకర్‌నాయక్ అనడం ఇది చాలా విచిత్రంగా ఉంది ఎందుకంటే ప్రజల ఇంతకు ముందే వారికి బుద్ధి చేప్పారు. వారిని 50వేలపై చిలుకు ఓట్లతో ఓడిచ్చినప్పటికి కూడా శంకర్‌నాయక్ బుద్ధి రాలేదు అంతే కాదు మహబూబాబాద్‌లో స్త సేవాలాల్ గుడి స్థలాన్ని గతంలో వారు అధికారంలో ఉన్నప్పడు బలవంతంగా రైతుల పైన ఉన్న భూములను లాక్కోని కబ్జా చేసీ రైతు ల పైన ఉన్న భూములను శంకర్‌నాయక్ తన పేరు పైన పట్టాలును చేయించుకున్నాడు రైతుల దగ్గర భూ మి లాక్కోని బలవంతంగా సంతాకాలు తీపుకున్నాడు ఆవీడీయోని కూడా సోషల్ మీడియాలో ప్రజలు చూసాం. మాజీ ఎమ్యేల్యే శంకర్‌నాయక్ ఎన్నో దందాలకు పాల్పడి ఎన్నొ ఎకారాల భూములు లాకుంకన్నందుకు మహబూబాబాద్ నియోజక వర్గం ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పిన శంకర్‌నాయక్ బుద్ధి రాలేదు.శంకర్‌నాయక్ ఓడిపోయిన మళ్లీ మాట్లాడడం సరైన కాదని వారు ఖండించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజాప్రక్షం/గూడూరు:** మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం యూత్ కాంగ్రేస్ నాయకుడు మంగా నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను మహబూబాబాద్ జీల్లా  నాయకలు మండల నాయకులు వేం శ్రీనువాస్ రెడ్డి,కత్తి స్వామి, రమేష్‌నాయక్, యాకుబ్‌పాష ,సమ్మక్క,కన్న బోయిన వెంకన్న,వాంకుడోత్ కోమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి చంటి స్వామి,వల్లేపు నాగరాజు,రాస మల్ల యాకయ్య,ఆశీర్వదించారు.

## కార్యకర్తలకు ఎల్లపుడూ అండగా ఉంటా

### పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి



**ప్రజాపక్షం/దామెర:** కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తాత కొమురయ్య ఇటీవల ప్రమాదానికి గురికాగా ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధితున్ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లపుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గండు రామకృష్ణ, గరిగె కృష్ణమూర్తి, దామెరుప్పుల శంకర్, ఆలేటి లింగమూర్తి, వేల్పుల ప్రసాద్, గడ్డం సదానందం, కొమురయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పిట్టల మొగిలి కుమార్తె వివాహ వేడుకల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండు రామకృష్ణ, గరిగే కృష్ణమూర్తి, దామెరుప్పుల శంకర్, ఆలేటి లింగమూర్తి, వేల్పుల ప్రసాద్, గడ్డం సదానందం, నక్క రాజేందర్, సోనబోయిన కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** పాలకుర్తి ఎమ్మెల్యే రాజకీయాలు మాని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బిఆర్ఎస్ నాయకులు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి, రంగు కుమార్ గౌడ్, హితవు పలికారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 13 న మైలారం గ్రామంలో గ్రామదేవతలు దుర్గమ్మ, మారెమ్మ బోనాల పండుగలో భాగంగా జరిగిన ఘర్షణలలో బిఆర్ఎస్ నాయకుల తప్పేమీ లేకున్నా కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు బనయించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా చేస్తామని హెచ్చరించా రు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని మరిచి అడ్డగోలు  రాజకీయాలు చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పూస మ ధు, బందెల బాలరాజు, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రం గా రెడ్డి, గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, ఐత రామ్ చం దర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఎం డి అక్బ ర్, కొమ్ము రాజు, చెడుపాక కుమార్, ఉబ్బని సింహాద్రి, జగన్, మైస వెంకటేశం, ఐత రవి, పిరని రాజు, చేడుపాక ఎల్లయ్య, జంగిలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిళ్ల బిజీలో నేతలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఆదివారం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో చాలా వివాహాలు జరిగాయి. ఈ వివాహాలకు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, నెక్కొండ మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి బిక్షపతి కూతురు వివాహానికి హాజరైన నూతన జంటను ఆశీర్వదించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, అలాగే నెక్కొండ మండల కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి మండల పార్టీ కార్యదర్శి తాటి పెల్లి శివకుమార్, సురేఖ, దంపతుల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తో పాటు టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి లు ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన గోశాల కవిత జగన్ కూతురు వివాహంకూ నేతలు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో టిపిసిసి సభ్యుడు పందెం రామానంద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, నెక్కొండ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు కొల్లి సుబ్బారెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి ఈదునూరి సాయి కృష్ణ, బుమని మధు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రమేష్, భారత రాష్ట్ర సమితి నేతలు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సంఘని సూరయ్య, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మా రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, ఆకుల శ్రీనివాస్, కట్టుకూరి నరేందర్ రెడ్డి, కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, తదితరులు ఈ వివాహ మహోత్సవాలకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## కోబాల్ తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కోబల్‌తండాలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు దుబ్బ రాములు నాయక్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం దుబ్బ రాములు నాయక్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసీన సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి గిరిజన సాంప్రదాయం ప్రకారం భోగ్ భండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా యూత్‌అద్యక్షులు బానోత్ చందు లాల నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ గిరిజన జాతి కోసం తన జీవితాన్ని అంకీతం చేస్తూ సానుకూల పద్ధతిలో చైతన్యవంతుల ను చేసే దివగా ఆయన చేసీన కృషిని గుర్తు చేస్తూ తప్పకుండా ప్రతి ఒక్కరూ ఆయన బోదించిన విషయాలను గుర్తు చేసుకోని నడవాలని ఉద్దేవించి అన్నారు, అనంతరం కోబల్ తండా నుండి గూడూరు మండలం కేంద్రంలోని పెద్ద ఎత్తున ర్యాలి నిర్వమించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్‌నాయక్,బాలునాయక్, భూక్య శంకర్‌నాయక్, ఇస్లావత్ బాల్య, బానోత్‌రమైష్, గ్రామ మాజీ సర్పంచ్ మూడు శ్రీను, మరెల్లి శోభన్‌బాబు, బిచ్చనాయక్, స్వామి, తదితరులు పాల్గోన్నారు.

## సమగ్ర సర్వేకు మరో అవకాశం

### ఆత్మకూరు మండల అధికారి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** గతంలో సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనని మండల ప్రజాపాలన కేంద్రంలో సమాచారం ఇవ్వలని, ఈనెల 16 నుండి 28వ తేదీ వరకు సమగ్ర కుటుంబ సర్వే కి సంబంధించిన సమాచారాన్ని మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో అందజేయాలని మండలాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 040 2 1111111ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో మా సిబ్బంది సర్వే చేసేటప్పుడు ఇండ్లకు తాళాలు వేసిన వారు అందుబాటులో లేనివారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ సర్వేలో పాల్గొనాలని కోరారు.

**16 నుండి 28 వరకు సమాచార నమోదుకు అవకాశం**

కుటుంబ సర్వే కి సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ కు  ఉదయం 9 నుండి  సాయంత్రం 5 గంటల మధ్య కాల్ చేసి సమాచారం అందజేయవచ్చునని, లేదా ఆన్‌లైన్ ఫారమ్ డౌన్‌లోడ్: సర్వే ఫారమ్‌ను https://seeepcsurvey.cgg.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోని,నింపి సంతకం చేసిన తర్వాత, ఎంపీడీఓ ఆఫీస్ ఆత్మకూరు నందు గల ప్రజా పాలన సేవా కేంద్రంలో సమర్పించవచ్చని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి  తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంతుల మల్లయ్య కుమారుడు రాజశేఖర్  పల్లవిల  వివాహ వేడుకలో ఆదివారం మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్  ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.  ఈ కార్యక్రమంలో మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఐత రాంచందర్, ఎండి.అక్బర్, చందు రాము యాదవ్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, ఐత కుమార్, పిరణి రాజు, జంపి తదితరులు పాల్గొన్నారు.